
ఏ.వి.ఎమ్. ప్రొడక్షన్స్
పున్నమినాగు
దర్శకత్వం: రాజశేఖర్
సంగీతం:
చక్రవర్తి
పాటలు:
వేటూరి సుందరరామమూర్తి
ఎమ్.కుమరన్, ఎమ్.శరవణన్, ఎమ్.బాలసుబ్రహ్మణ్యన్
AVM
PRODUCTIONS

నటీనటులు

చిరంజీవి	రతి
నరసింహరాజు	మేనక
పద్మనాభం	జయమాలిని
ధూళిపాళ	గౌరి
మిక్కిలినేని	నళిని
రామదాసు	సుమంగళి
బాలకృష్ణ	బేబీ కాంచన
మాష్టర్ వెంకటేశ్వర్లు	స్వర్ణముఖి (సర్పనృత్యం)

★

నిర్మాతలు :
M. కుమరన్, M. శరవణన్,
M. బాలసుబ్రహ్మణ్యన్

స్క్రీన్‌ప్లే, దర్శకత్వం :
రాజశేఖర్, B. Sc.,

కథా సంగ్రహం:

ప్రతి తండ్రి తన కొడుకు జీవితం పూలబాటలా, మంచి పాటలా సాగిపోవాలని కోరుకుంటాడు.

అలాటి ఓ తండ్రిపేరు పాపన్న. అతనాపల్లెలో పాములు పట్టుకుని అమ్ముకుంటూ జీవితం గడుపుతూ వుంటాడు. తన కుటుంబమంతా పాముకాటు అనే శాపంవల్ల నాశనమై పోతున్నారని, తన కొడుకు నాగులుని ఏ తండ్రీ పెంచలేని విధంగా పెంచాడు. అతని కిప్పుడు యిరవైఏళ్ళ వయసు వచ్చింది. ప్రతి పున్నమి రాత్రి ఆ గ్రామములో ఓ విచిత్ర సంఘటన జరుగుతూ వుంది.

ఆ సంఘటనకి, పాపన్నకి ఏవిటి సంబంధం ?

ఆ సంబంధానికి సరియైన జవాబు కావాలంటే-

మీ వూరిలో మీ అభిమాన థియేటర్ వెండితెరపై చూడండి!

* పాటలు *

రచన :
వేటూరి

పాట - 1

పాడినవారు :
పి. సుశీల అండ్ పార్టీ

ఆమె: నీదేం పోయె నీ యమ్మ కొడకా
పోతే పోయె మా ఎంట పడకా
ఆ కాయ నీ సొంతమా..?
ఈ పండు నీ సొంతమా...?

కోరస్: నీదేం పోయే నీ యమ్మ కొడకా
పోతే పోయె మా ఎంట పడకా
అల్లిబిల్లి — అల్లిబిల్లి — అల్లిబిల్లి —
అల్లిబిల్లి ఛ ఛ ఛ

ఆమె: తోట నడిగి ఎవరైనా చెరువు నీళ్ళు తాగుతారా
తేటి నడిగి ఎవరైనా తేనె పిండుకుంటారా...?
ఓ తోటమాలి — నీ మతి మాలి
ఆ పళ్ళు రాలకుంటె—నీ పళ్ళు రాలకుండునా

కోరస్: ఆ పళ్ళు రాలకుంటే—నీ పళ్ళు రాలకుండునా

ఆమె: ఆ పువ్వుకోసి ఆడపిల్లకివ్వలేని తోటమాలి
ఈ తోట నీ సొంతమా ...? ।నీదేం పోయె।

కోరస్: - అల్లిబిల్లి - అల్లిబిల్లి - అల్లిబిల్లి -

ఆమె: పలకమారి పండుపై చిలక కొట్టుకుంటుందా
చిలకలాంటి చిన్నదుంటె వలపు రేగకుంటుందా
ఆ కర్రలేకుంటే నీ బుర్రరామకీర్తన
పిందె కోసి పిల్లకింత పెట్టలేని తోటమాలి
నీ ఆట పట్టించమా...? :నీదేం పోయె:

రచన :
వేటూరి

పాట - 2

పాడినవారు :
బాలసుబ్రహ్మణ్యం, సుశీల

అతను జలకాలు ఆడేటి జాబిల్లి మొలకా
నీ సోకె కోకంటె నీ కెందుకలకా
చూపు చూపూ చుట్టాలయితే నన్నే కట్టుకోక
ఎదలో వున్నా ఎదరే వున్నా ఏలా కట్టుకోక

ఆమె; సరసాలు ఆడేటి నా సామిరంగ
నీ చూపుకే పలికె నాగూటి చిలక
చూపుకు చుక్కలు రగిలేవేళ నన్నే కట్టుకోక
చీకటి వెలుగుల చీరలు కడితే ఏలా కట్టుకోక

అతను: పదహారు పోని పదిహేడు రాని
పరువాల నీ పట్టుకోక
మంచుల్లో తడిసె మల్లెల్లో విరిసే
అందాలు సరిగంచు రైక

ఆమె: జాజీమల్లి తోటలన్నీ జాను తెనుగు పాటలల్లీ
పాడుతుంటె పాలపిట్ట గూడు కట్టింది.
పాటలాంటి పడుచువాణ్ణి తోడురమ్మంది.

అతడు: అల్లీ బిల్లీ అందాలన్నీ నన్నే అల్లుకోక
మల్లీ వస్తానంటూ మాత్రం అపుడే వెళ్లిపోక

ఆమె: నీ జంట లేని విదురంటు రాని
రేయంత కలలైన రాక
నీ చూపు సోకి సుడిగాలి తాకి
పగలంత రేయైన కాక

అతడు: ఈడు ఈడు తోడు పెట్టి
గడ్డ పెరుగు మీగడంటే
కొంగుచాటు రంగులన్నీ పొంగుతున్నాయి
దాచుకున్నా దోచుకుంటా చూడు అమ్మాయి

ఆమె: హద్దు పద్దూ అన్నీ దాటి నన్నే హత్తుకోక
అంతో యింతో ఇమ్మని మాత్రం అంతా
పుచ్చుకోక.

రచన : వేటూరి

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

పాట - 3

పున్నమి రాత్రి పువ్వుల రాత్రి
వెల్లువ నాలో పొంగిన వెన్నెల రాత్రి
మగువ సోకునే మొగలి రేకులై
మత్తుగ పిలిచే రాత్రి
మరుడు నరుడిపై మల్లెల చల్లి
మై మరిపించే రాత్రి
ఈ వెన్నెలలో ఆవేదనలో
నాలో వయసుకు నవరాత్రి

కలగా మిగిలే కడరాత్రి
కోడెనాగుకై కొదమనాగివి
కన్నులు మూసే రాత్రి
కామదీక్షలో కన్నెలందరూ
మోక్షం పొందే రాత్రి
నా కౌగిలిలో యీ రాగిణితో
తొలకరి వలపుల తొలిరాత్రి
ఆఖరి పిలుపుల తుదిరాత్రి

రచన :
వేటూరి

పాట - 4

పాడినవారు :
బాలసుబ్రహ్మణ్యం, సుశీల

అతడు ; అద్దిరబన్న ముద్దులగుమ్మ -
ముద్దుగ వున్నాది
అన్నెల మిన్న వెన్నెల కన్న
వెచ్చగ వున్నాది
తస్సా చెక్కా అందాలన్నీ
చెమ్మా చెక్కా లాడేస్తుంటే
అబ్బడి సొత్తు దెబ్బకు
చిత్తు అయ్యిందమ్మాయీ

ఆమె : ఒద్దిరబన్న ఒద్దుర అన్న వలవేస్తున్నాది
నిద్దరలోన మెలకువలోన వాటేస్తున్నాది
తస్సా చెక్కా నీ వాటంలో
చెమ్మా చెక్కా కోలాటంలో
అమ్మడివోకె పిల్లడిసొమ్ము అయ్యిందబ్బాయీ

అతడు: తేనెల కన్న తీపిగ వున్న వయసొకటున్నది
మల్లెలకన్న మత్తుగ వున్న మనసొకటున్నది

ఆమె ; రెండిటికన్న రెపరెపమన్న జంటొకటున్నది
నీ జంటొకటున్నది ఆ జంట కౌగిట్లో
ఎన్ని చప్పట్లో
జాతరగున్నాది - ఒక జాతరగున్నాది

ఆమె ; రాతిరి పగలు రమ్మంటున్న చూపొకటున్నాది
ఆ చూపు చుక్కై పగలే వెన్నెల
కవ్విస్తున్నాది

అతడు: కన్ను కన్నూ కలిసిన ముచ్చట కమ్మగ
వున్నాది
ఒక గుమ్మగ వున్నాది -
ఆ ముద్దు ముచ్చట్లో ఎన్ని చప్పట్లో
అల్లరిగున్నాది - ఒక అల్లరిగున్నాది

రచన :
వేటూరి

పాట - 5

పాడినవారు :
ఎస్. పి. శైలజ

గడుసు సిన్నది గంగానమ్మ
గుడిసె సిన్నది అనుకోకమ్మ
బిలుపు సూసినా బులుపు సూసినా
తలుపు తీసినా పోలేరమ్మ
దాటిపోలేరమ్మా - ఏం ఛాన్సు లేదు.

సుక్క పొడుపుకె పొద్దు పొడుపులు
అద్దరాతిరే అట విడుపులు
అనుకోమంది అమ్మ -
సిన్ననాడు మా అమ్మ
సూదవొచ్చిన సుప్పనాతులు
కొంగు పట్టిన కొండ ముచ్చులు
సుట్టాలన్నది అమ్మమ్మ మా అమ్మను
గన్న అమ్మ
ఎన్నెల్లో గుజాలలరైకంత గూటెక్కి
పోతుంటె

ఎన్నెల్లో నా యీడు ఏడెక్కి - పోతుంటె
ఎట్టాగమ్మా - ఎట్టాగమ్మా - దామ్మా
॥గడుసు॥

మొగ్గలప్పుడు సిగ్గులొద్దని —
పిందెలప్పుడే పిల్లముద్దని
అనుక్తో మన్నది అమ్మ - వాదకంత ఒదినమ్మ
మల్లెపువ్వులో మంచువుంటదని
మంచుదులిపితే మాడిపోతదని
ఇనుక్తోమన్నది అమ్మమ్మ రాజమంద్రి రాజమ్మ
హాయలున్న సోకంతా హారెత్తి పోతుంటే.
లయలున్న సోగ్గాడు రాకుండ కూకుంటే
ఎట్టాగమ్మ - ఎట్టాగమ్మా - దామ్మా
॥గడుసు॥

టెక్నిషియన్స్

కథ	: రామనారాయన్	స్టిల్స్	: నేషనల్ చెల్లయ్య
మాటలు	: యన్. ఆర్. నంది	డ్యాన్సు	: విమల
పాటలు	: వేటూరి	పబ్లిసిటీ	: ఈశ్వర్
ప్లేబాక్	: యస్. పి. బాలసుబ్రహ్మణ్యం. పి. సుశీల, యస్. పి. శైలజ	ప్రెస్ రిలేషన్స్	: శ్రీకృష్ణ
		ప్రెస్ పబ్లిసిటీ	: విజయ పబ్లిసిటీస్, విజయవాడ
సంగీతం	: చక్రవర్తి	ప్రొడక్షన్ కంట్రోలర్	: కె. వీరప్పన్
మేకప్	: ప్రసాద్, శివనాధ్	ప్రొడక్షన్ మేనేజర్	: జె. దొరై
కాస్ట్యూమ్స్	: సి. కె. కన్నన్	ఎడిటర్	: యమ్. వెల్లస్వామి
స్టూడియో	: ఏ. వి. యమ్.	ఫోటోగ్రఫి	: వి. రంగా
కళ	: ఏ. కె. శేఖర్	అసోసియేట్ డైరెక్టర్	: రామ్‌సూరి

డిస్ట్రిబ్యూటర్స్ :

ఆంధ్ర : విజయా పిక్చర్స్ — నైజాం : విజయా సురేష్ పిక్చర్స్

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-11 ఫోను, 77064



ఏవిఎమ్ ప్రొడక్షన్స్
పున్నమి నాగు
దర్శకత్వం రాజశేఖర్
AVM
PRODUCTIONS